ఏమని సంబోధించాలో తెలియడం లేదు! పూజ్యులయిన నాన్నగారికి...అని వ్రాయాలంటే... అందుకు మీరు అర్హులు కారేమో!!

మీరే ఆలోచించండి!!!

"నాన్న" అన్న పదానికే నిర్వచనమయిన మీరే...ఇంతటి దారుణానికి తలపెడుతారని నేను కలలో సైతం ఊహించలేదు.

కరణ్ యాక్సిడెంట్‌లో చనిపోయాక నేనెంతగానో కృంగిపోయాను. పెళ్ళయి పది మాసాలు తిరగకుండానే...నా పసుపు కుంకుమలు చెదిరిపోయినపుడు మీ మనసెంత బాధపడిందో నాకు తెలుసు!

# మమకారానికి అటూ...ఇటూ...

## - వాసుప్రేమ్

అత్తవారింటి నుంచి మళ్ళీ పుట్టింటికి తీసుకొచ్చారు మీరే!!

తన కూతురు తనకేం భారం అన్న భావంతోనే...

నా చిన్నప్పుడే అమ్మ పోయింది..

అపుడు మీరే దిక్కు!

ఈనాడు నా భర్త పోయాడు...

మళ్ళీ...మీరే దిక్కు!!

అపుడూ...ఇపుడూ...నన్ను పువ్వుల్లోనే పెట్టి చూసుకున్నారు.

కానీ..."ఆ అందమయిన పూవు క్రింద ఓ ముళ్ళు వుందని ఈరోజే తెలిసింది..."

నేను గర్భవతి అని తెలిసాక-

మీరు నాకు అబార్షన్ చేయించాలనుకున్నప్పుడే... మొదటిసారిగా మీరంటే అసహ్యం కలిగింది.

ఏర్పాట్లు కూడా చేసుకున్నారు. కాని నాకు అప్పటికే ఆరు మాసాలు నిండాయని, ఆ సమయంలో అబార్షన్ చేస్తే, నాకే ప్రమాదం అని డాక్టర్ అంకుల్ హెచ్చరించడంతో, మీకు మీ కూతురు మీదనున్న మమకారంతో కాబోలు...ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారు.

నాకు మళ్ళీ పెళ్ళి చేయాలనే ఉద్దేశ్యంతోనే ఇలా ప్రవర్తించానని మీరే స్వయంగా ఒప్పుకున్నారు."సంతోషం"!

కానీ కరణ్ స్థానంలో మరొకరిని ఊహించాలంటే...నా మనసెందుకో అంగీకరించడం లేదు.

కరణ్ ప్రతిరూపం నాలో రూపుదిద్దుకుంటోంది. బాబులో కరణ్‌ని చూసుకునేందుకు వీలుగా...

మీలో ఓ తండ్రి మనసు బాధతో మూలుగుతుందని తెలుసు...కూతురి జీవితం పాతికేళ్ళ ప్రాయంలోనే మోడువారిపోవడం ఏ తండ్రికయినా బాధాకరమే...

కాని అంతా విధీబలీయం!

ప్రశాంతంగా సాగిపోతున్న నా జీవిత ప్రవాహంలో అలల సుడుల్ని రేపి కరణ్‌ని నాకు దూరం చేసి, తుఫాను సృష్టించిందీ విధీ...

ఈ విధి పైనే ప్రతీకారవాంఛ తీర్చుకోవాలన్న కసి నాలో రోజు రోజుకు ఎక్కువయితోంది...

దీనికి పరిష్కారం...

నేను బాబుకు కనితీరాలి...

అందుకే...మిమల్ని ధిక్కరించాను మొదటిసారిగా...

బహుశా ఇదే చివరిసారి కూడా కావచ్చునేమో!

ఇదంతా నా బాబు కోసమే!!

కోరుకున్నట్టుగా బాబే పుట్టాడు.

నాలో...మళ్ళీ ఈ జీవితంపై ఆశలు చిగురించాయి.

మీరు కూడా బాబుపై ప్రేమను కురిపిస్తూ, ముద్దు చేయడం చూసి ఎంతగానో ఆనందించాను.

కానీ, మీదంతా 'నటనే'నని తెలిసిపోయింది. పనిమనిషి రంగడికి డబ్బు ఆశ చూపి, నా బాబును అంతమొందించాలని, వేసిన మీ పథకం తెలిసింది.

ఈ పథకం వేసి మీరెంతగానో పతనమయ్యారు. రాత్రి మీరే విషయాన్ని రంగడికి చెబుతుంటే విన్నాను.

ముక్కుపచ్చలారని నా ముద్దుబిడ్డను చంపేందుకు మీమనసెలా ఒప్పుకుంది.

"నిన్నటి వరకు మీలో 'ఓ మహామనిషి' కన్పించేవాడు. ఆ మనిషి అదృశ్యమయ్యాడేమో గాని రాత్రి మీలో ఓ 'క్రూరమృగాన్ని' గమనించి చలించిపోయాను".

ఒకవైపు బాబుపై ప్రేమను నటిస్తూనే...

మరోవైపు హత్యాప్రయత్నాలూ...నా పెళ్ళి ప్రయత్నాలు చేస్తూ ద్విపాత్రాభినయాన్ని చేస్తున్నారని ఏమాత్రం గమనించలేకపోయాను!

బహుశ మీ మీద వున్న అపారనమ్మకమే అలా చేయించిదేమో!!

"హాట్సాఫ్! ఫర్ యువర్ గ్రేట్ పెర్ఫామెన్స్".

కరణ్ బ్రతికుంటే మీరీ ప్రయత్నం చేసేవారా?

నాకు మళ్ళీ పెళ్ళి చేయాలన్న ఆలోచనే మిమ్మల్ని 'మృగం'లా మార్చివేసింది. ఇక్కడ మీరో న్యాయవాదన్న విషయాన్ని పూర్తిగా విస్మరించినట్టున్నారే?!

నా చిన్నతనంలోనే అమ్మపోయినపుడు మీరు మరో పెళ్ళి ఎందుకు చేసుకోలేదు?!

కేవలం నాకోసమే కదూ...

ఎస్...నాకు సవతి తల్లి రాకుండా వుండడం కోసమే.

మీరు అమ్మను ఎంతగా ప్రేమించేవారో నాకు బాగా తెలుసు.

ఎలా అంటే...అమ్మ తర్వాత మీ మనస్సును పూర్తిగా చదివిన పాత్రదాల్ని నేనే కదా!

మీరు అమ్మ స్థానంలో మరొకరిని ఊహించలేదు.
ఎట్ ది సేమ్ సిట్యూవేషన్ నేనూ కేశవ్ స్థానంలో మరొకరిని ఊహించలేదు. ఎంతైనా మీ కూతుర్నే కదా!
నాలో ప్రవహిస్తుంది మీ రక్తమే కదా!!
న్యాయశాస్త్ర నిపుణులయిన మీకే, తన కూతురికి అన్యాయం చేస్తున్నానేమోనని ఏకోశానా...అనిపించలేదా?!




'క్రిమినల్ లాయరైన' మీరే చివరకిలా 'క్రిమినల్'గా మారుతారని ఊహించని పరిణామం!
బాబులో కరణ్‌ని చూసుకుంటూ...కుదుట పడుతున్న సమయంలో...మీరే 'బాబు' పాలిట 'మృత్యువు'గా దాపురించారు.
ఇక్కడుంటే బాబుకే ప్రమాదం.
బాబు లేకుండా నేనుండలేను.
నేను లేకుండా మీరుండలేరని కూడా తెలుసు. అందుకే వెళ్తున్నాను.
కన్నబిడ్డ వియోగం ఎలా ఉంటుందో...మీకూ తెలియాలిగా...
ఇదే మీకు సరైన శిక్ష!

బాబును తీసుకొని వెళ్ళిపోతున్నారు.

నేను ఎక్కడికి వెళ్తాపోనని ఆలోచిస్తున్నారు కదూ!

"మృత్యువుకు దూరంగా...అర్థం కాలేదూ...?!
మీకు దూరంగా..."
సురక్షిత ప్రాంతాల అన్వేషన కొరకు...
నిన్నటి మీ కూతురు...
విసీల

ఉత్తరం చదివాక, రాజశేఖరవర్మ పూర్తిగా స్థంభించిపోయాడు. తానెంత పాపానికి తలపెట్టాడు?! ఇప్పడతనికి తన మీద తనకే అసహ్యం...ఏవగింపు...కూతురు లేని తనకే జీవితం ఎందుకు? అతనికంతా శూన్యంగా కన్పిస్తోంది. గదంతా దద్దరిల్లేలా అరిచాడు. పిచ్చిగా రోధిస్తున్నాడు.

కూతురు కవిపించకపోయేసరికి...

వెరటనే...

రైల్వే స్టేషన్‌కి పరుగులు దీసాడు.

స్టేషన్ రద్దీగా వుంది. అంత జనంలో ఇనీల జాడ దొరకడం లేదు.

ఒకరిద్దరిసీ విసీలే...అనుకొని పలుకరించబోయాడు.

అలసిపోయి...ప్లాట్‌ఫాంపై ఆత్రుతతో దిక్కులు కలియచూస్తున్నాడు. మరోవైపు అతని గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి.

అతనికి కొద్ది దూరంలో విసీల...


ఓ సిమెంట్ బెంచి పైన కూర్చుని బాబును తన కొంగు చాటున అదిమి పట్టుకుని...ట్రైన్ కోసం చూస్తూ వెక్కివెక్కి ఏడుస్తోంది.

రైలు రావడానికి అరగంట లేటని అనౌన్స్‌మెంట్...

వచ్చిపోయే జనంతో ప్లాట్‌పాం మరీ రద్దీగా వుంది. వెదుకుతున్న కళ్ళకు హఠాత్తుగా కూతురు కనబడింది.

"విసీలా..." అంటూ పిలిచాడు. అరిచినట్టుగా...

ఆ పిలుపుతో ఆర్థత తొంగిచూసింది.




ఆమె తలెత్తి చూసింది అప్రయత్నంగా...

దూరంగా తండ్రి తనవైపే పరిగెత్తుకొస్తున్నాడు.

ఒక్కసారి విసీల గుండె ఝుల్లుమంది. తన బాబుపాలిట 'యమధర్మరాజు'లా భావించిందేమో...

బాబునెత్తుకుని పరుగులు తీస్తోంది. ప్లాట్‌ఫాం మీదకి...

వెనుక రాజశేఖరం గారు.

ముందు విసీల.

ఆమె అప్పటికే స్టేషన్‌కి దూరంగా పరిగెత్తింది. శరీరం అలసిపోయింది. గుండె వేగం పెరిగింది. కళ్ళు బైర్లుకమ్మాయి. చెక్కిళ్ళపై కన్నీటిధారలు ఆమె నిస్సాహాయతను చెబుతున్నాయి. రైలు పట్టాలను దాటుకుంటూ అవతలి వైపునకు పరుగులు తీస్తుంది. ఆయాసంగా రొప్పుతూ...

స్టేషన్ మాస్టర్ రైలు పట్టాలను మార్చాడేమో..

ఆమె ఎడమకాలు రైలు పట్టాల మధ్య చిక్కుకుంది.

ఆమెకు ఏం తోచని పరిస్థితి...ఎంతగా ప్రయత్నించినా కాలు బయటకు రావడం లేదు.

దూరంగానున్న తండ్రి...తనవ బాబు పాలిటి మృత్యురూపంలో దగ్గరవుతున్నాడు...

ఎదురుగా గూడ్సు రైలుబండి వేగంగా వస్తుంది. విసీల వైపే...

ఆమెలో ఆందోళన ఎక్కువైంది.

గూడ్సు రైల దగ్గరవుతుంటే...మృత్యువు ఎంతో దూరంలో లేదని, "ఓ మై గాడ్, ప్లీజ్ సేవ్ మై చైల్డ్!" అంటూ..

బాబును తండ్రి కేసే విసిరింది. ఒక నిర్ణయానికి వచ్చినట్లు...

రాజశేఖరం బాబును అందుకున్నాడు.

క్షణంలో...

గూడ్సు రైలు వేగంగా వచ్చి, విసీలను అమాంతంగా బలిదీసుకుంది. ఉవ్వెత్తున ఎగిసిన రక్తం రాజశేఖరం ముఖంపై చిమ్మింది.

తన కళ్ళ ముందే కన్న కూతురి ప్రాణాలు 'విసీలాకాశంలో' కలిసిపోయాయి.

"విసీలా..." అంటూ పిచ్చిగా అరిచాడు.

దిక్కులు ప్రతిధ్వనించాయి.

ప్రాణానికి ప్రాణంగా చూసుకున్న కూతురు తన కళ్ళ ముందే 'సమాధి' అయిపోయింది.

దీనికి కారణం తనేనంటూ అతని అంతరాత్మ ఘోషిస్తోంది. బాబు కన్నీటి ధారల్లో...అతనికి కూతురి రూపం లీలగా మెదిలింది.



## బిచ్చగత్తె

ఖాళీ సత్తు గిన్నెలో
ఆమె కన్నీటి చుక్కలే ముత్యాలు
నూలు పోగులేని ఆ శరీరాన్ని
మదవు చూపులు తూపులై
గుచ్చుకుంటాయి.
ఆమె పెదాల మీద
దుఖాల భూకంపాలు
మొలుస్తూంటాయి.
గొంతు దాటలేని ఆమె ఆర్తి
లావా అయి తొణుకుతూంటుంది.
ప్రతి వాకిలీ
ఆమెకు చిరిగిన విస్తరై
వెక్కిరిస్తూంటుంది.
ఇళ్ళాళ్ళ కసుర్లు విసుర్లు
ఆమె గుండెల్ని
బ్లేడులై కోస్తూంటాయి.
అయినా ఆమెలోని సహనం
నిరాశా – నిస్పృహల ఆహారం వల్ల
పెరుగుతూనే వుంటుంది.
దూషణ – భూషణ
తిరస్కారాలకు
తను స్పందించడం
మానేసింది.
అన్నం మెతుకు రాలకపోయినా
ప్రతి లోగిలోను – ఆమె
'అమ్మా!' అంటూ
అమృతాన్నీ – అమృతత్వాన్నీ
చిలకరిస్తూనే వుంటుంది!

– చిమ్మపూడి శ్రీరామమూర్తి,
మంచిర్యాల.